# 7

# మన జీవితములో దేవుని చిత్తము

## (1 థెస్సలొనీకయులకు 4:1-8)

దేవుని వాక్యము ద్వారా దేవుని మనస్సును చూడటానికి మరియు దేవుడేమి ఆలోచించుచున్నాడో తెలుసుకొనుటకు మనకు అవకాశము కలదు. దేవుడు మన జీవితాలకేదైతే కావాలని కోరుకొనుచున్నాడో దానిపై దేవుని దూరదృష్టిని పొందవచ్చు. ఆయనేమి కోరుకొనుచున్నాడో? మొదటి థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక 4వ అధ్యాయము ఈ ప్రశ్నకు సమాధానమును కలిగియుంది.

ఈ పత్రికలో, మూడు అధ్యాయాలలో ముందుగానే తెలియజేసిన ఆనందకరమైన శుభవార్తలో, థెస్సలొనీకయుల మధ్య బోధించబడిన సువార్తను మరియు క్రైస్తవులగుటకు సందేశమును ఆసక్తితో స్వీకరించినవారిని గూర్చి పౌలు జ్ఞాపకం చేసాడు. తీవ్రమైన ఒత్తిడి, హింసల మధ్య కూడ విశ్వాసములోను మరియు ప్రేమలోను ఎదిగేటటువంటి కాలము కొనసాగుచునే ఉండినది. ఈ నూతన క్రైస్తవుల వృద్ధి వారి ఉపదేశకుల గొప్ప ఆనందమునకును మరియు ఆదరణకును మూలమైనది. పౌలు వారి వృద్ధిని జ్ఞాపకము చేసినవాడై, ఈ నూతన క్రైస్తవులు తమ వృద్ధిని కొనసాగించుకొనులాగున మరియు అభివృద్ధి పరుచుకొనులాగున ఉపయోగపడు కొన్ని ముఖ్యమైన సూత్రాలను మరియు ప్రయోగపద్ధతులను చర్చించుటకు మొదలు పెట్టాడు.

4:1–8లోని ఉపదేశం, పరిశుద్ధులగుట యొక్క అవసరమును ఎత్తిచూపుచున్నది. జీవితము యొక్క పరిశుద్ధత అనేది క్రైస్తవ వృద్ధికి ఒక ప్రాముఖ్యమైన భాగము. ఈ క్రైస్తవులు ఆరాధించుచున్న దేవునిని ప్రతిబింబించుటకు పరిశుద్ధతయే అవసరమైయున్నది. ఈ విగ్రహారాధికులైన సమాజములో, ప్రజల జీవితాలు వారు ఆరాధించిన మరియు వారు విశ్వసించిన దేవుని యిష్టమును ప్రదర్శించాయి. సమాజములోని అన్యజనులు నిజమైన దేవునిని గూర్చి నేర్చుకొనవలయునంటే, క్రైస్తవుల జీవితములు దేవుని పరిశుద్ధత యొక్క వాస్తవమైన రూపచిత్రాన్ని అందించాలి.

### మనకొరకై దేవుని పాత్రను వెతకండి! (4:1)

4:1వ వచనములో పౌలు "అభ్యర్థించుట మరియు హెచ్చరించుటతో" మొదలు పెట్టెను లేదా క్రొత్త నిబంధనలోని అనేక పత్రికలలో చూసినట్లు – తన పాఠకులను యాచించుటతో మరియు వేడుకొనుటతో మొదలు పెట్టాడు – ఈ మాటలు తరచూ ఈ పత్రిక వ్రాయుటకైన ఒక ముఖ్య ఉద్దేశమును సూచిస్తూ, ఒక ప్రత్యేకమైన అభ్యర్థన లేదా విన్నపమునకు ఆసక్తిని చూరగొనుచున్నాయి. మనము ఒక పత్రిక వ్రాయునప్పుడు, మనము చెప్పవలసిన అనేకమైన విలువైన సంగతులు యుండవచ్చు, కాని సాధారణముగా వ్రాయుటకు గల ఒక ప్రత్యేకమైన కారణమును కలిగియుంటాము. ఆ కారణము ఆ పత్రిక స్వీకరించువారు చేయవలసిన పనిని గూర్చిన అభ్యర్థనయైయుండవచ్చు. అదేవిధముగా, నూతన నిబంధన కలిగియున్నటువంటి

యితర విలువైన సందేశాలన్నింటిలో తరచూ చేయవలసిన ఒక ప్రత్యేకమైన క్రియను లేదా పనికైన అభ్యర్థన, "నేను బ్రతిమలాడుకొనుచున్నాను," "వేడుకొనుచున్నాను," "విజ్ఞాపన చేసుకొనుచున్నాను" అను మాటలతో పరిచయం చేయబడేది. అటువంటి వాక్యభాగము పత్రిక యొక్క ముఖ్యమైన భాగమును పరిచయం చేస్తుంది.

పౌలు సంఘమును ఏమి చేయమని అడుగుచున్నాడు? దేవునితో నడుచుకొనుట యందు మరియు సంతోషపెట్టుటయందును "అంతకంతకు అభివృద్ధి" చెందమని అడుగుతున్నాడు (4:1). అయితే వాటిలో వారు సరిగా పనిచేయుటలేదని దానియర్థమా? కానే కాదు! వారు ఈ పనిని యింతకుముందే చేసియున్నారని ఈ వచనమందు చెప్పబడింది. చాలా సార్లు ఈ పత్రికలో పౌలు వారు యింతకు ముందే మంచిగా చేస్తున్న పనిని యింకా బాగా చేయవలసినదిగా పౌలు ఈ క్రైస్తవులను అడిగాడు. 4:9, 10 వచనాలలో, ప్రేమిస్తున్నందులకు పౌలు వారిని మెచ్చుకొనెను, కానీ ప్రేమయందు అభివృద్ధిచెందమని వేడుకొన్నాడు; 5:11వ వచనములో వారు చేయుచున్నట్టుగానే, యొకనినొకడు ఆదరించి యొకనినొకడు క్షేమాభివృద్ధి కలుగజేసుకొనుడి అని అడిగాడు.

కొన్నిసార్లు మనము ఏదైతే తప్పుగా జరుగుచున్నదో దానిగూర్చి మాత్రమే బోధించగలము లేదా బోధించబడాలని అనుకుంటాము. యిక్కడ మంచి పనిని చేస్తూ యింకా మరింతగా మేలైనదానిని చేయుటకు ప్రోత్సహించబడిన ప్రజలుగల మూడు ఉదాహరణలు కలవు. ఇది దేనిని పోలియుందనగా, ఒక మంచి క్రీడాకారుడు తన యొక్క పూర్తి శక్తి సామర్థ్యాలను అభివృద్ధి చేసుకొనుటకు సహకరించినట్లుగా ఉన్నది. మీరు ఒలంపిక్ క్రీడలలో అభ్యర్థులు కాగలవారి కొరకు చూస్తున్నట్లైయితే, మీరు మంచిగా రాణించగలిగిన యవ్వన వయస్సుగలవారిని ఎంచుకొందురు మరియు, తను మరీ మేలైన స్థితికి లేదా పనికి తనను అభివృద్ధిచేసుకొనగలడని తెలిసి తను తన యొక్క శక్తిగల స్థితికి చేరుకునుటకు అతనికి సహాయము చేసెదరు. అదే విధముగా, థెస్సలొనీకయులు కూడ మెరుగైన స్థితిలో దేవునికి సేవచేయుటకు తమను తాము వృద్ధిచేసుకొను శక్తి కలిగియున్నారు.

మనకొరకైన అన్వయింపు ఏమనగా, చెడును చేయుటను తప్పించుకొనుటకు ప్రయత్నము చేయుటకంటే, మన తలాంతులను ఉపయోగిస్తూ వాటిని అభివృద్ధి చేసుకొనుటకైనది. ఉపదేశకులుగా, సలహాదారులముగా, మరియు తల్లిదండ్రులముగా, కొన్నిసార్లు మనము చెడుకు వ్యతిరేకముగా మాత్రమే బోధిస్తాము, మరియు మన విద్యార్థులను, సహోదరులను, మరియు పిల్లలను వారు చేస్తున్న పనులు యింకా మేలైన రీతిలో జరిగించుటకు వారిని ప్రోత్సహించులాగున వారిలోని మంచి క్రియలను, మరియు నైపుణ్యములను, మరియు శక్తి సామర్థ్యాలను నొక్కిచెప్పుటను మరచి పోతుంటాము. వారు చేస్తున్న మంచి పనికి మరియు చేసిన మంచి పనికై థెస్సలొనీకయులను మెచ్చుకొనుచూ మరియు కృతజ్ఞత తెలుపుచూ, దేవునితో వారు నడుచుకొనుచున్న విధానములో మరింత మేలైన రీతిలో సేవ చేయునట్లుగా వారిని ప్రోత్సహించుటకు పౌలు ఈ పత్రిక యొక్క తరువాయి భాగమును వ్రాసాడు.

వారి జీవితములో వారు ఎలాగు నడవాలి? దేవుని సంతోషపెట్టునట్టుగా! "ప్రభువుకేది ప్రీతికరమైనదో దానిని పరీక్షించమని" ఎఫెస్సీ సంఘమునకు చెప్పబడినది! (ఎఫెసీయులకు 5:10). మన లక్ష్యము కూడ అదే కావాలి. మనమేది చేయాలనుకుంటున్నామో దానిని చేయుట, సాధారణముగా మనకు అందుబాటులో ఉన్నవాటిని చేయుట, లేదా మన

మనసాక్షిని అనుసరించుట అనేవి ఎల్లప్పుడు దేవుని సంతోషపెట్ట లేవు. దేవుడేమి కోరుకుంటున్నాడో, దానినేలాగు చేయవలెనో మనము తప్పక నేర్చుకొనవలెను. దేవునిని సంతోషపెట్టగలుగులాగున దేవుని వాక్యమును అంగీకరించుదుము రండి! ఇదే మన జీవితములోని పాత్ర!

## దేవుని ఆజ్ఞలను జ్ఞాపకముంచుకొనండి (4:2)

థెస్సలొనీకయాలో ఉన్న క్రైస్తవులు వారు యింతకుముందే నేర్చుకొనిన సంగతులను జ్ఞాపకము చేసుకొనవలసినదిగా కోరబడ్డారు. వారు నేర్చుకొనినదేమిటో మనము ఈ అధ్యాయములో కొంచెము ముందుకు వెళ్ళి చూద్దాము, అయితే ప్రధానమైన సూచనయేమనగా, వారు యింతకుముందే స్వీకరించిన బోధను మరచిపోకూడదు (4:2).

ఎంత తరచుగా మనము యింతకు ముందే నేర్చుకొనిన వాటిని ప్రక్కన పెడతావుంటాము! దీనికై మనము అనేక కారణాలు కలిగియుండవచ్చు. బహుశ మనము నేర్చుకొనిన బోధ కష్టముగా యుండవచ్చు, బహుశ దానిని మనము అంగీకరంచకపోవచ్చు. బహుశ అది మనకు అనవసరము అని ఆలోచించవచ్చు; లేదా దానిని కార్యరూపములో అమలు చేయడానికి మనము సోమరులము కావచ్చు! ఇలాంటి అనేక కారణాలు మనము కలిగియుండవచ్చు. ఎన్నోసార్లు మనము సత్యమును తెలుసుకొనుటయే అసత్యమును పూర్తిగా అన్వయించుకొనుట అని అనుకుంటాము. కాని సత్యమును తెలుసుకున్నంత మాత్రమున మనము దానిని అన్వయించుకొనినవారము కాము.

కారణమేదైనప్పటికిని, దేవుని వాక్యమునుండి విలువైన బోధను స్వీకరించి, తరువాత వాటిని సాధనచేయక, ప్రక్కన బెట్టుటయనేది ఎంత వ్యర్థమైనదో! ఒకవేళ అలా జరిగినట్టయితే, మనకు యివ్వబడిన సూచనను గుర్తుచేసుకొనులాగున బోధకుడు మనలను ప్రోత్సహించవలెనను; మరియు మనము వాటివలన జీవించులాగున తిరిగి వాటిని మనకు బోధించవలెను, మనము తప్పక దేవుడు చెప్పినవాటిని నిరంతరము జ్ఞాపకము చేసుకొనవలెను – మరియు వాటిని చేయవలెను!

## అవినీతికి దూరముగాయుండుడి (4:3)

3వ వచనము "పరిశుద్ధతకు" మరియు "లైంగిక అవినీతికి" గల విస్తారమైన వ్యత్యాసముపై కేంద్రీకృతమైయున్నది. పరిశుద్ధుడైన మనుష్యుడు దేవుని కొరకు, దేవునిని సంతోషపెట్టుటకు ప్రత్యేకపరచబడినాడు. లైంగిక అవినీతిగల వ్యక్తి తనను సంతోషపెట్టునట్లు తన సొంత లైంగిక వాంఛను తీర్చుకొనును. పరిశుద్ధతయనదే ప్రత్యేకపరచిన లేదా ప్రత్యేకమైన వినియోగముకొరకు దాచిపెట్టబడుటగా వర్ణించబడినది. అది ఏదనగా బైబిల్‌లో చెప్పినట్లుగా "పరిశుద్ధులుగా" దేవుని వినియోగము కొరకు ప్రత్యేకపరచబడినట్టుగా వర్ణించ బడింది. దేవుని మార్గములో ఉపయోగించడానికి దేవుని ప్రజలు ప్రత్యేక పరచబడినవారు కాబట్టి, వారు పరిశుద్ధమైన ప్రజలు లేదా "పరిశుద్ధులు." క్రొత్త నిబంధనలోని పదాలైన "పరిశుద్ధులు," "పరిశుద్ధత," మరియు "పవిత్రత" అనేవి ఒకే ప్రాథమిక గ్రీకు పదమునుండి వచ్చినవైయుండి, ఒకే ఆలోచనను కలిగియున్నాయి.

వేరు వేరు వస్తువులను ప్రత్యేకమైన ప్రయోజనాలకొరకు ఉపయోగించుట మనకు

అలవాటు. ఒక టేబుల్‌క్లాత్ టేబుల్ పై వేయడానికి, ఏర్పాటుచేయబడి దానికొరకు అది దాచిపెట్ట బడింది; మనము దానిని గచ్చును శుభ్రం చేయటానికో లేదా బూట్లు పాలీష్ చేయటా నికో ఉపయోగించము. అదే విధముగా, మనము కూడ ప్రత్యేకపర్చబడి, ప్రత్యేకమైన ప్రయోజనముకొరకు మనలము మనము బద్రపరచుకోవాలని దేవుడు కోరుకొనుచున్నాడు. వివాహమునందు – మన లైగింక జీవితాలు కూడ ఒక ప్రత్యేక ప్రయోజనముకొరకు బద్రపరచబడ్డాయి.

కొంతమంది వారిలోయున్న లైంగిక సంబంధాలు కలిగియుండుట తమంతట అవే తప్పని, కాబట్టి వారు ఒంటరిగాయుండుటయే మరి పవిత్రమైన స్థితి అని బోధించిరి. ఈ కారణముచేత వారు అందరికి లేదా కొందరికి వివాహమును నిషేధించిరి. విశ్వాసమునుండి పడి పోయినవారిలో కొందరు "వివాహమును నిషేదించిరి" అని దేవుని వాక్యము బోధించుచున్నది (1 తిమోతి 4:1–3). అయితే దేవుని ఉపదేశము ఏమైయుందనగా "వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైననది గాను ఉండవలెను; వేశ్యా సంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును" (హెబ్రీయులకు 13:4). లైగింక సంబంధాలనేవి విలువైనవి మరియు అట్టివి వివాహమందు దేవునిచే ఘనపరచబడినాయి. వివాహమునందు మాత్రమే మనము లైగింక క్రియలను కలిగియుండినట్లైయితే, మనము దైవీకమైన జీవితానికి మనలను సమర్పించుకొందుము.

## పరిశుద్ధముగా యుండుట నేర్చుకొనుడి (4:4)

సరియైన మార్గములో, సరియైన ఉద్దేశముకొరకు ఎలా మన శరీరములను ఉపయోగించవలెనో నేర్చుకొనుట "సాధారణమైన క్రియ" కాదు. ఇది ఎలా చేయగలమో మనము నేర్చుకొనవలెను (4:4). 4వ వచనములో జ్ఞాపకము చేయబడిన ఘటము 2 కొరింథీయులకు 4:7లో వ్రాయబడినట్టు మన వ్యక్తిగతమైన శరీరమైయుండవచ్చు లేదా 1 పేతురు 3:7లో వలే; బహుశ అతని భార్య యొక్క శరీరమైయుండవచ్చు, కానీ ఈ రెండింటిలో ఏదైనప్పటికి ఇది ఖచ్చితముగా మన శరీరముల ఉపయోగమును గూర్చియే చర్చించబడింది.

దేవుని ఘనపరచులాగున మన శరీములను ప్రత్యేక పరచాలనుకుంటే, మనము దేవుడు మనలను ఏమి చేయాలని కోరుకుంటున్నాడో దానిని అభ్యసించవలెను. కొంతమంది తమకు కావాలనుకున్న ప్రకారమో లేదా యితరులు చేయుచున్న ప్రకారమో, లేదా సమాజము యొక్క వైఖరి ప్రకారమో యుండునట్లు తమ లైగింక కార్యకములను జరిగింతురు. మనము మనకు నచ్చినట్లు చేస్తున్నట్టయితే, లేదా యితరుల యొక్క మాదిరిని అనుసరించినట్టయితే, మనము ఖచ్చితముగా దేవుని యొక్క మార్గమునకు వ్యతిరేకముగా వెళ్ళెదము. దేవుడు కోరుకొనినదానిని మనము అనుసరించవలెను, చివరికి అది మనలను మనము నియంత్రించుకొనుటయైనను లేదా మార్చుకొనుటయైనను సరే లేదా యితరులు సాధనచేయడానికి లేదా అంగీకరించడానికి వ్యతిరేకముగా ఉండినను, దానిని తప్పక పాటించవలెను.

## కామాభిలాషనుండి తప్పించుకొనండి (4:5)

ప్రజలు భక్తిహీనతతో కూడిన లైంగిక కార్యకలాపాలలో పాల్గొనుటకు గల

కారణమేమిటి? ఇది బైబిలే పిలిచినటువంటి "కామాభిలాష." ఇది ఒక బలమైన లైంగిక ప్రేరేపణను సూచించుచున్నది. ఇదే గనుక మన క్రియలను నడిపించు శక్తియైనట్టయితే, అప్పుడు మనము ఈ కోరికలనే అనుసరించెదము కానీ దేవుని సంకల్పమును కాదు (4:5). అన్యజనులు తమ కామాభిలాషను తృప్తిపరుచుకొనుటకు వారిని వారు లైంగిక క్రియలలో నిమగ్నము చేసుకొనిరి. చివరికి వారు ఆరాధనకు వచ్చిన వారితో సాంగత్యము చేయులాగున ఈ రకమైన లైంగిక కార్యకలాపాలను ఆరాధనలో భాగముగా చేసిరి. వారి దేవుళ్ళు కూడ వారివంటివారైయున్నారని ఈ విగ్రహారాధికులు అనుకొనిరి; వారు ఈ దేవుళ్ళను వారివలే మానవ విధానాలలో పోరాడి, ప్రేమలోపడి మరియు ఒకరినొకరు మోసము చేసుకొనువారిగా చూసిరి, అటువంటి దేవుళ్ళ యొక్క క్రియలను అనుసరించుట ద్వారా వారు వారిని సంతోషపెట్టుచున్నామని అనుకొనిరి.

ఈ థెస్సలొనీకయులు "విగ్రహములను విడిచిపెట్టి జీవముగలవాడును సత్యవంతుడునగు దేవుని" వైపు తిరిగినప్పుడు (1:9), వీరు దేవుడేమి కోరుకొనుచున్నాడో, దాని ప్రకారము తమ లైంగిక వాంఛలను నియంత్రించుకొనుట నేర్చుకోవాలి. మనము దేవుని ఆరాధించువారమై ఉండాలనుకొంటే, దేవుని సంకల్పమును మన జీవితముకొరకు సాధనచేయవలసినవారమై యున్నాము.

ఏ విధముగా లైంగిక వాంఛలు నియంత్రించబడతాయి? అపొస్తలుడైన పౌలు యౌవ్వనుడైన తిమోతికి ఈ విధముగా చెప్పాడు: "ఎవడైనను వీటిలో చేరక తన్ను తాను పవిత్రపరచుకొనినయెడల వాడు పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచబడి, ఘనత నిమిత్తమైన పాత్రయైయుండును" (2 తిమోతి 2:21). పౌలు అతనిని "నీవు యౌవనేచ్ఛలనుండి పారిపొమ్ము, పవిత్ర హృదయులై ప్రభువుకు ప్రార్థన చేయువారితోకూడ నీతిని విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము" అని విజ్ఞప్తిచేసాడు (2 తిమోతి 2:22).

ఈ వచనములు కొన్ని భక్తిహీనత గల లైంగిక ఉచ్చులను తప్పించుకొనుటకైన కొన్ని విలువైన ఆలోచనలను కలిగియున్నాయి. మొదటిది, మీరు ఘనమైన, పవిత్రమైన వారిగా దేవుని సేవలో ఉపయోగపడగలరని గుర్తించండి. అటువంటి జీవితము మీకు కావాలని నిర్ణయించుకొనండి. రెండవది, యౌవ్వనేచ్ఛల ద్వారా మిమ్మును నియంత్రించుటకు శోధించబడే పరిస్థితులనుండి "పారిపోండి." మూడవది, నీతిని, విశ్వాసమును, ప్రేమను, మరియు సమాధానమును వృద్ధిచేసేటటువంటి కార్యకలాపాలలో మిమ్మును మీరు ఉంచుకొనండి. నాల్గవది, ఎవరైతే నిశ్పక్షపాతముగా, స్వచ్ఛమైన హృదయముతో దేవునిని ఆరాధించాలనుకుంటారో వారితో ఆరోగ్యకరమైన క్రియలయందు మిమ్ములను మీరు కలపి పనిచేయండి, ఇట్టిది వారు చేసినదానిని మీరు చేయుటకు మీకు సహకరించును.

## నీ సహోదరునికి మోసము చేయకు (4:6)

ఎప్పుడైతే ఒకడు తనను తాను లైంగిక సంబంధమైన దుర్నీతిలో ఉంచుకొనునో, అతడు దేవుని సంకల్పమునకు వ్యతిరేకముగా వెళ్ళును – అంతేకాక అతడు తప్పుచేసినవాడును మరియు తన సహోదరుని మోసము చేసినవాడగును (6 వచనం). అతడు యితరుల యొక్క అన్యాయమైన అవకాశములను తీసుకొనును. యిద్దరు సమ్మతించని పెద్దలమధ్య లైంగిక

అలవాట్లు – బైబిల్ వ్యభిచారము, జారత్వము, లేదా స్వయం సంపర్కముగా పిలిచినటువంటి అలవాట్లు మొదలగునవి ఏ వ్యక్తి యొక్క సంకల్పమునకును వ్యతిరేకముగా ఉండక – హత్య లేదా దొంగతనము వంటివాటివలే లేవు కాబట్టి యివి సరియైనవే అని కొందరు పోరాడిరి. (చివరికి ఎక్కడైతే యిటువంటివి అక్రమముగా ఉండినవో, అక్కడ యిటువంటివి "బాధించని నేరములుగా" పిలువబడనవి.)

దేవుని వాక్యము ప్రకారము, ఈ పాపములను బట్టి యితరులు కూడ బాధపడుదురు. అవి తప్పక ఒకని మనసాక్షిని నష్టపరుచును, కుటుంబముతో తన సొంత సంబంధమును నష్టపరచును, మరియు దేవునితో తనకు గల సంబంధమును కూడ నష్టపరుచును. ఈ చెడ్డ అలవాట్లు చాలా తీవ్రమైనవిగాయుండును. మరియు చాలా సంవత్సరాల వరకు నిలిచియుండును – బహుశ జీవితకాలమంత కూడ ఉండొచ్చు.

ఇద్దరు లైంగిక సంబంధికులు వారు కలిసి యుండగలరో లేదో తెలుసుకొనుటకు పెళ్ళికిముందు కొంతకాలము కలసియుండుట సహకరించునని కొంతమంది ప్రజలు అనుకుంటారు. ఇది దేవునికి లేదా ఒకరికొకరు నిబంధన చేసుకొనకుండా లైంగిక సంబంధాలను కలిగియుండుట, యిటువంటి సంబంధాలు స్థిరమైనవి కావు. ఇది స్థిరమైన విధానానికి, సమర్పణకు, మరియు దేవుడు అంగీకరించిన సంబంధాలు ఉండు విధానానికి చాలా సూక్ష్మమైన వ్యత్యాసము కలిగియుండినది. పాపమనేది ఎల్లప్పుడు యితరులను బాధపరచును. ఈ వచనము బోధించుచున్నదేమనగా మనము ఈ విధానములో యితరుల జీవితములకు నష్టము కలిగించినట్టయితే దేవుడు మనలను బాధ్యులుగా చేయును.

వివాహమనేది భార్య మరియు భర్తల యొక్క జీవితములలో కష్టాలను తెస్తుంది, కాబట్టి వివాహము చేసుకొనుట మంచిదికాదని కొందరు చెప్పుకొనిరి. థెస్సలొనీకయులు క్రైస్తవులగుటకు తీర్మానించుకొన్నప్పుడు యిలాంటి వాదననే వారు ఉపయోగించి ఉండవచ్చు. సువార్త ప్రకటనకు కలిగిన శ్రమలు, మరియు వ్యతిరేకతలు వారి మార్పునకు కూడ కలుగునని వారు ఎరిగియుండిరి (1:6; 2:14-16).

అయితే యిక్కడ, "ఈ క్రియ కొన్ని సమస్యలను మరియు ఇబ్బందులను తెచ్చిపెట్టునా?" అనేది ప్రశ్నకాదు, కానీ ప్రశ్నయేమనగా, "ఈ క్రియలో దేవుడు ఆశించేది ఏమిటి?" ఒకవేళ మనము చేయవలసినది దేవుడు కోరుకున్నది ఇదియైతే, ఫలితమేమైనప్పటికి పరిస్థితులను మరియు పర్యవసనాన్ని అధిగమించులాగున దేవుడు సహకరిస్తాడని తెలుసుకొని – మనము దానిని చేయవలెను, "దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము" (రోమీయులకు 8:28).

### దేవుని పక్షమున ఉండుటకు నిర్ణయించుకొనండి (4:7, 8)

దేవుడు మనలను ఒక ఉద్దేశము కొరకు పిలిచాడు. దేవుడు మనలను ఎట్లు పిలిచాడు? సువార్తలోని క్రీస్తును గూర్చిన శుభవార్త ద్వారా పిలిచెను. 2 థెస్సలొనీకయులకు 2:14లో దేవుడేమి చేసాడో మనకు చెప్పబడినది: "మీరీలాగున రక్షింపబడి మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క మహిమను పొందవలెనని, ఆయన మా సువార్తవలన మిమ్మును పిలిచెను." సువార్త ప్రకటించబడినప్పుడు, దేవుడు ప్రజలను తన యొద్దకు పిలుచుకుంటున్నాడు, ఎందుకనగా

ఆయన క్రీస్తునందు వారితో తన మహిమను పంచుకోవాలనుకుంటున్నాడు. దేవుడు ప్రజలను సువార్త ద్వారా పిలుచుచున్నాడు కాబట్టి, ఆయన మనలను శకునము ద్వారా, దర్శనముల ద్వారా, లేదా రహస్యమైన సంజ్ఞలద్వారా పిలుచుట లేదని మనము తెలుసుకోవచ్చును. సువార్తకు ప్రత్యాన్నమయమైనదేది లేదు.

దేవుడు మన ప్రయోజనము కొరకే మనలను పిలిచెను. దేవుడు తన సంకల్పమునంతయు కూడ తనకు నచ్చిన విధముగా జరిగించాలనుకుంటున్నాడు కాబట్టి. అది మనకు మంచిదైనను కాకున్నను మనము వాటిలో ఇమిడిపోవడానికి తప్పక ప్రయత్నము చేయాలని అనుకొనవచ్చు, కానీ ఆయన సమస్తమును మన ప్రయోజనము కొరకే చేయుచున్నాడని గమనించాలి. విగ్రహారాధికులు వారి దేవుళ్ళను శక్తివంతమైన వారిగా చూసిరి అనగా వారిపై కొన్ని ఆశీర్వాదములను ఉంచులాగున వారు తప్పక వారి దేవుళ్ళను సంతోషపెట్టాలి మరియు మెప్పించాలలని చూసిరి.

దేవుడు ప్రణాళికలను కలిగియున్నాడనేది నిజమైయుండగా, ఆయన వాటిని మన ప్రయోజనము కొరకే చేసియున్నాడు. ఎందుకనగా, దేవుడు మనకు మేలైనది యివ్వాలని కోరుకొనుచున్నాడు! మనమాయనకు స్పందించకమునుపే దేవుడు మనకు అనేక ఆశీర్వాదములను యిచ్చియున్నాడు. మరియు ఎల్లప్పుడూ మనమాయన స్నేహితులమైయుండాలని కోరుకొనుచున్నాడు. “తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరికొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతోపాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు?” (రోమీయులకు 8:32). అది మనమారాధించు దేవుని యొక్క గుణము – ఉదారతగల దేవుడు! ఆయన మన వద్దనుండి ఏదైతే కోరుకొనుచున్నాడో అది మన ప్రయోజనము కొరకు అడుగుచున్నాడని మనము ఖచ్చితముగా చెప్పవచ్చు. ఆయన ఏదైతే మనకొరకు కోరుకొనుచున్నాడో అది చాలా మేలైనది!

పరిశుద్ధ పరచబడుట అనేది దేవుడు మన కొరకు చేసిన సంకల్పము (4:7, 8). ఆయన మనలను పవిత్రపరచాలనుకొనుచున్నాడు అనగా ఒక ప్రత్యేక కారణము కొరకు ప్రత్యేకపరచుట లేదా పరిశుద్ధముగా యుండుట. ఒక థియోటర్‌లోని “ప్రత్యేకమైన” స్థలాలు లేదా కుర్చీలు ముఖ్యమైన ప్రజలు కొరకు ప్రత్యేకించు ఉంచుతారు లేక సిద్ధపరచి ఉంచుతారు. క్రైస్తవులనేవారు కూడ “ప్రత్యేకమైన” ప్రజలు అనగా, దేవుని కొరకు బద్రపరచబడినవారు!

దేవుడు మనలను క్రీస్తునందు పరిశుద్ధపరచినప్పుడు మనము దేవుని పరిశుద్ధతను పంచుకొనుచున్నాము మరియు ఆయనతో సహవాసము కలిగియుండవచ్చు. “నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడియున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశలననుసరించి ప్రవర్తింపక, మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి” (1 పేతురు 1:15, 16).

మనము దేవునిలో సహవాసము కలిగియుండినప్పుడు, మనము ఆ సహవాసము యొక్క ప్రయోజనాలను పంచుకొనవచ్చును. మనము క్రైస్తవులమైనప్పుడు, “విధేయులైనవారికి ...” (అపొస్తలుల కార్యములు 5:32) పరిశుద్ధాత్మను యిచ్చియున్నాడు. పరిశుద్ధాత్మ “మన స్వాస్థ్యముగా ...” (ఎఫెసీయులకు 1:14) యివ్వబడినది. ఏవైనా, ఏదైనా వస్తువులను కొనుచున్నప్పుడు ముందుగా యిచ్చునటువంటి డిపాజిట్ లేదా డబ్బు చెల్లించుట. యిది

ఏమని సూచించుచున్నదనగా మనము మిగిలన సొమ్మును తరువాత మొత్తముగా చెల్లిస్తామని సూచన. అదేవిధముగా మనలను నిత్యత్వము కొరకు జీవించుటకైన ఉద్దేశమునకు సూచనగా మనకు దేవుని ఆత్మ యివ్వబడినది.

ఒకవేళ ఎవరైనా ఒకడు మనము మొత్తము డబ్బును చెల్లిస్తామని నమ్మకుండినట్లైయితే, అతడు మనం ముందుగా యిచ్చిన సొమ్మును తిరస్కరించును. అదేవిధముగా ఒక బలహీనమైన క్రైస్తవుడు తనలోని దేవుని ఆత్మ యొక్క పరిశుద్ధతను తిరస్కరించినట్లుగా జీవించినట్టయితే, అతడు దేవుడు భవిష్యత్తులో ఆయనను దీవిస్తాడని నమ్మకము లేదని సూచించుచున్నాడు. ఒకడు లైగింక దుర్నీతిలో తనను తాను చిక్కించుకొనినప్పుడు, దాని ఫలితంగా, అతడు దేవునితో, “నీవు నాకు నిత్యత్వపు దీవెనలు ఇస్తావని నాకు నమ్మకము లేదు” అని చెప్పుచున్నాడు. దేవుని తలంపులు అసత్యములని అతని భావము.

మనకొరకైన పాఠమేమనగా, దేవుని ఆత్మను మనతో పంచుకొన్నందుకు ప్రశంసించుట మరియు మనము మనలను దీవించాలనే తన తలంపును నమ్మియున్నామని చూపుట. ఈ విధముగా చేయుటకు మనము లైంగిక దుర్నీతిని “విసర్జించవలసినవారమైయున్నాము” (2 తిమోతి 2:22) మరియు పరిశుద్ధతను “సాధించి” మనకొరకైన దేవుని పాత్రను అంగీకరిస్తూ మరియు “ప్రభువును చూచుటకు” సిద్ధపడవలెను (హెబ్రీయులకు 12:14). థెస్సలొనీకయులు ప్రభువైన యేసును మరలా చూడాలనుకంటున్నారు మరియు ఆయన రాకడయందు తిరిగి ఆయనతో ఏకం చేయబడాలనుకుంటున్నారు (1:10). ఈ కోరిక వారు తమ జీవితాలలో దేవుని సంకల్పము ప్రకారము జీవించులాగున వారికి సహకరించినది. యిది మనకునూ సహకరించును.

## ముగింపు

దేవునివలేయుండుటయనేది మనమందరము ఓడిపోవు ఒక పెద్ద ప్రక్రియ. మనమాయన ప్రపంచములో మిక్కిలి ప్రయోజకులమైయుండుటకు సహాయము చేస్తూ మరియు తన స్వభావము ప్రతిబింబించులాగున దైవిక సంబంధమైన క్రియలను మరియు వైఖరిని అవలంబించుటకు మనలను అభ్యర్థించుట కొనసాగిస్తూ, క్రీస్తులో ఉండినవారు – మారమనస్సునొంది పాపక్షమాపణ కోరుకున్న ప్రకారము దేవుడు వారి పాపములను క్షమించును. దుర్నీతి అనేది దేవుని యొక్క పరిశుద్ధ విధానములో జీవించుటనుండి మనలలు ఆకర్షించుటకు తరచూ ఉపయోగించునటువంటి సాతాను యొక్క బలమైన శోధన.

దుర్నీతివలనైన అపాయమును గూర్చి జాగ్రత్తగా యుండుము. మరియు ఒక పరిశుద్ధమైన దేవుని సేవకునిగా మిమ్మును మీరు ప్రత్యేకపరుచుకొనుటకు ప్రణాళిక చేసుకొనుము. దేవుని కొరకు ప్రత్యేకమైన వ్యక్తిగా యుండుము. ఆయనను సేవించుటకు ఆయన మిమ్మును ఎన్నుకొనెను. ఈ కార్యమందు మీరు విజయులైయుండునట్టుగా ఆయన మీకు సహకరించును!